ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందాలు వివరాలు
ఏజెంటువారా పోస్టువారా
రూ.పై. రూ.పై.
సంవత్సర చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములు 6-50 7-80

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

విజయవాడ
మంగళవారం
24-7-73
THE ANDHRA PATRIKA
Regd. H. No. 506

సంపుటం : 60
సంచిక : 112
పుటలు : 4
వెల : 16 పైసలు

విత్తనములు అమ్మకము
హెచ్చుదిగుబడి నిచ్చే రకములు మరియు హైబ్రిడ్ విత్తనములవాడి హెచ్చుధరాలు పొందండి. ముఖ్యంగా కాటన్ H4 & వరండ్లీ మరియు మొక్కజొన్న, పొద్దు, జొన్న, గోధుమ, వరి, కూరగాయలు విత్తనములకు సంప్రదించండి.
భారత్ హైబ్రిడ్ సీడ్స్ & ఆగ్రో ఎంటర్ ప్రైజెస్
రాజమహేంద్ర బిల్డింగ్స్, విజయవాడ-520001.
ఫోన్స్ : ఆఫీసు : 699. నివాస : 766.
ప్రతిచోటా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను.

స్వల్ప సంఖ్యలోనే పరీక్షలకు విద్యార్థుల హాజరు : పెక్కుచోట్ల పూర్తిగా బహిష్కరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23 :

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో నేడు ప్రారంభమైన కళాశాల డిగ్రీ పరీక్షలకు కొన్నిచోట్ల విద్యార్థులు పూర్తిగా గైరుహాజరైనారని, కాగా మరికొన్నిచోట్ల నూటికి నూరు శాతం హాజరైనారని ఈ మధ్యాహ్నం రాజధానికి అందిన అధికార వర్తమానం ద్వారా తెలుస్తోంది.

విజయవాడలో దేవనారాయణ కళాశాల, గుంటూరులోని రెండు కళాశాలలలోను, గుడివాడ, మచిలీపట్నం, నందిగామ, ఆచంటలోని కళాశాలలలోనుకూడా విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేదు.

గుడివాడ కళాశాలలో 290 మంది, మచిలీపట్నం కళాశాలలో 289 మంది, నందిగామ కళాశాలలో 70 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో నూటికి 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు. కొన్ని చోట్ల శాంతియుతంగా పికెటింగ్ జరిగింది. శాంతిభద్రతల స్థితి బాగున్నదని జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి తెలియజేశారు. ఏలూరులోని సి. ఆర్. ఆర్. కళాశాలలో 1003 90 మంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్, లెక్చరర్లు పరీక్షలు జరుగుతుండగా పర్యవేక్షణ జరుపుతున్నారు. తమ ఉపాధ్యాయులే పర్యవేక్షకులుగా ఉంటే, పరీక్షలకు హాజరు అవుతామని శిబిరంలో చెప్పారు. ఆ ప్రదేశమే ఏలూరులో జరిగింది.

నర్సాపురంలో 340 మందికి 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినారు. అయితే ప్రిన్సిపాల్ మాత్రం హాజరుకాలేదు.

గుంటూరులోని 16 పరీక్షా కేంద్రాలలో 90 శాతం హాజరు ఉన్నది. పిఠాపురం రాజా కాలేజీలో 5 కంటే తక్కువ శాతం పరీక్షలకు హాజరైనారు. గుంటూరు స్త్రీల కళాశాలలో 92 శాతం, హిందూ కాలేజీలో 5 శాతం విద్యార్థులు హాజరయినారు.

విశాఖపట్నంలో హాజరు చాలా తక్కువగా ఉన్నది. విశాఖపట్నంలోని వి. ఎస్. కృష్ణా కళాశాల, ఎ. వి. ఎస్. కళాశాలలలో ఎవరూ హాజరుకాలేదు. అనకాపల్లిలో కూడా పరీక్షలకు ఒకరూ హాజరు కాలేదుట. విజయనగరంలో 39 శాతం హాజరు ఉన్నట్లు చెప్పబడుతోంది.

కృష్ణా జిల్లాలో హాజరు 20 శాతంకు తక్కువగా ఉంది. విజయవాడలోని లయోలా కళాశాలలో 345 మందికి 30 మంది, ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కళాశాలలో 746 మందికి 244 మంది, స్టెల్లామేరిస్ కళాశాలలో 300 మందికి 260 మంది పరీక్షలకు హాజరైనారు.

బందరులోని హిందూ కళాశాలలో 600 మందికి ఒక్క విద్యార్థి మాత్రమే పరీక్షకు హాజరుకాగా, నోబెల్ కళాశాలలో 308 మందికి 7 మంది జాతీయ కళాశాలలో 470 మందికి 45 మంది విద్యార్థులు హాజరయినారు. తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాలలో 25 శాతం, ఎ. ఎం. జె. కళాశాలలో 4.9 శాతం పెదనందిపాడులో 1.1 శాతం, విద్యార్థులు హాజరైనారు. గుంటూరుజిల్లా అమరావతి కళాశాలలో నూటికి నూరు మంది విద్యార్థులు పరీక్షకు గైరు హాజరైనారు.

గుడివాడలోని స్త్రీల కళాశాలలో 55 మందికి 48 విద్యార్థినులు, జగ్గయ్యపేట కళాశాలలో 300 మందికి 53 మంది, ఒంగోలులో 439 మందికి 19 మంది, చీరాల బాలుర కాలేజీలో 316 మందికి 17 మంది స్త్రీల కళాశాలలో 44 మందికి 35 మంది పరీక్షలకు హాజరైనారు. ఇవాళ మధ్యాహ్నం ఆంధ్ర ప్రాంతంలో పి. యు. సి, మెట్రిక్ హోరియంటల్ టైటిల్ పరీక్షలు జరుగుతున్నాయి.

రెండు బి.ఎడి కళాశాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు.

నర్సరావుపేట కళాశాలలో 94 శాతం, నగరం (రేపల్లె) కళాశాలలో 92 శాతం, బాపట్ల కళాశాలలో 91 శాతం విద్యార్థులు హాజరైనారు.

—o:o—

"భయం పుట్టే ధరలు చెప్తున్నారు, సూపర్ బజార్‌లో గాని కొన్నారేమిటి యివాళ ఈ సామానంతా!"

రాజ్యసభ నుంచి ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, జులై 23 : కర్నూల్‌లో ఇటీవలి రాజకీయ అందోళనపట్ల హర్యానా ప్రభుత్వము వ్యవహరించే తీరుపై రాజ్యసభలో ప్రస్తావించడానికి సభాధ్యక్షుల అనుమతి ఇవ్వనందుకు నిరసనగా రాజ్యసభ నుంచి ఆకాలీ, జనసంఘం, సంస్థా కాంగ్రెసు సభ్యులు వాకౌట్ చేశారు. అంతకు పూర్వం పటేలు, కర్నూల్‌లో సంఘటనను కేవలం శాంతి, భద్రతల సమస్యగా పరిగణించవద్దనీ, దీనిపై కనీసం సవివరమైన తీర్మానాన్ని అయినా అనుమతించవలసిందనీ అధ్యక్షున్ని కోరారు.

చర్చకు అంగీకరించని అధ్యక్షులు చెప్పారు. భారతప్రభుత్వానికీ ఈ విషయంలో సంబంధం ఏమిటని తాము తమ వాంఛర్‌లో ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించినప్పుడు వారు సంతృప్తికరమైన సమాధానం చెప్పలేకపోయారన్నారు.

—o:o—

పంజాబ్ సభాపతి రాజీనామాకు 39 మంది శాసనసభ్యుల విజ్ఞప్తి

చండీగఢ్, జులై 23 : భూమి ఆక్రమణ ఆక్రమణ విషయంలో దర్యాప్తు జరిపిన హర్‌చంద్‌సింగ్ చేసిన విమర్శల దృష్ట్యా శాసనసభాపతి శ్రీ దర్బారాసింగ్ తమ పదవికి రాజీనామా చేయాలని 39 మంది పంజాబు కాంగ్రెసు శాసన సభ్యులు నేడు ఒకసంయుక్త ప్రకటనలో కోరారు.

హర్‌చంద్‌సింగ్ విమర్శలకు గురిఅయిన అభివృద్ధి శాఖ మంత్రి శెట్టైన్ రతన్‌సింగ్, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ గుర్మీజుసింగ్‌ల రాజీనామాలు ఆమోదించటంలో ముఖ్యమంత్రి ధైర్యంగా వ్యవహరించారని వారు పేర్కొన్నారు.

—o:o—

ఉక్కు శాఖ పాయ్‌కి అప్పగింత

న్యూఢిల్లీ, జులై 23 : భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ కొంత కాలంగా ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తారు.

ఈ మేరకు నేడు రాష్ట్రపతిభవన్‌నుంచి ప్రకటన వెలువడింది.

బియ్యం టోకువర్తకం స్వాధీన నిర్ణయం మారలేదు

న్యూఢిల్లీ, జులై 23 : పప్పుఖరీదు తరుణం నుంచి ధాన్యం, బియ్యం టోకు వాణిజ్యాన్ని స్వాధీన పర్చుకోవాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయంలో మార్పేమీలేదు.

నిర్వహణ వివరాలు పరిశీలనలో వున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి వాటిని ఖరారు చెయ్యడం జరుగుతుందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షిండే నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల కాలంలో చెప్పాడు.

—o:o—

హైదరాబాద్ జీఎం రేషనింగ్ ఆఫీసర్

హైదరాబాదు, జులై 23: శ్రీ వి.గోవిందరాజన్. కేంద్ర ప్రభుత్వం సర్వీసునుంచి రాగానే హైదరాబాద్ రీజనల్ రేషనింగ్ ఆఫీసరుగా నియమితులయ్యారు.

—o:o—

పాట్నా, జులై 23: బీహారులో దుర్భిక్షం వల్ల ఏర్పడిన పరిస్థితులను తట్టుకొనడానికి తగినన్ని ఆహార ధాన్యాలు నిల్వలో వున్నవని కేంద్రమంత్రి ప్రకటించారు.

ముల్కీ నిర్వచనంపై రిట్ : విచారణకు హైకోర్టు స్వీకృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 23 : పూర్వపు హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన తెలంగాణా ప్రాంతానికి ముల్కీ నిర్వచనం పరిశీలించవలసిందని న్యాయమూర్తి శ్రీ ఎస్. వీరారెడ్డి గత ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పు వెల్లడి నాడు చేసిన సవరించిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు విచారణకు స్వీకరించారు.

15-2-73 న న్యాయమూర్తి శ్రీ వీరారెడ్డి యిచ్చిన తీర్పుపై శ్రీ ఎస్.అనంతపద్మనాభరెడ్డి, ఎం.వి. అప్పారావు అప్పీలుచేశారు. ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావుఎక్బోటే, న్యాయమూర్తి శ్రీ వెంకటేశ్వరరెడ్డి గార్లతో కూడిన డివిజన్ బెంచ్‌వారు అప్పీలును విచారణకు స్వీకరించారు. ఈ అప్పీలుతో పాటుగా యీ వ్యవహారానికి సంబంధించిన మరో న్యాయమూర్తి చేసిన సూచనను (న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి ముల్కీ నిర్వచనంపై ఎక్కువ మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ జరపాలని లోగడ సూచన చేశారు) యీ సందర్భంలో ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలును, అన్నింటిని కలిపి ఆగస్టు 3 వారంలో విచారణ చేయాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎక్బోటే, న్యాయమూర్తి శ్రీ వెంకటేశ్వరరెడ్డి ఆదేశించారు.

15-2-73న న్యాయమూర్తి శ్రీ వీరారెడ్డి ఒక రిట్ పిటిషన్‌పై తీర్పు యిస్తూ ముల్కీ నిర్వచనం తెలంగాణాలో జన్మించిన వారికైనా తెలంగాణా మినహా నిజాం సంస్థానం నుండిగాని, పంజాబ్, కేరళ, బెంగాల్ లేదా తదితర రాష్ట్రాల నుండిగాని వచ్చినవారికి మాత్రమే వర్తిస్తాయని పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ వీరారెడ్డి తీర్పులో కోషం ఉందని రిట్ పిటిషన్ విచారణను తీసుకుంటూ డివిజన్ బెంచ్ వారు అభిప్రాయపడ్డారు.

—o:o—

విదేశ గోధుమల దిగుమతి : వానికి చెల్లించిన రేట్లు

న్యూఢిల్లీ, జులై 23 : 1970 నుంచి 1972 వరకు భారతదేశం అమెరికా నుంచి 38,58 లక్షల టన్నుల గోధుమలు కొనుగోలు చేసింది. వీని ఖరీదు 153 కోట్ల ఏడువందల లక్షల రూపాయలని వ్యవసాయ మంత్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ ఏడాది జనవరి—ఏప్రిల్‌లో దిగుమతి చేసిన గోధుమలకు రేవులో దిగిన రేటు క్వింటాల్‌కు రు 100.50గా ఉందని కూడా మంత్రి వివరించారు.

గోధుమల పంపిణీ మీద కేంద్రం చెల్లించిన సబ్సిడీ దిగుమతి చేసిన వానికి క్వింటాల్‌కు రు 3.28లు. దేశవాళీ గోధుమలకు రు24.05 అని కూడా ఆయన చెప్పారు.

—o:o—

తిరువేంద్రం, జులై 23: ఆహారదుస్థితికి నిరసనగా నేడిచ్చట పెక్కు పూరేగింపులు సచివాలయం ముందు జరిగాయి.



ధరల పెరుగుదలపై లోక్‌సభలో వాయిదా తీర్మానానికి అనుమతి

న్యూఢిల్లీ, జులై 23 : అమితంగా పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలోను, ప్రజలకు సమంజసమైన ధరలకు తగినన్ని ఆహార ధాన్యాలు, ఎగుమతి సరఫరా చేయడంలోను ప్రభుత్వ వైఫల్యంపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ నేడు ఆమోదించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుల తరఫున మీనాక్షి కమ్యూనిస్టు పార్టీ నాలుగుకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా చదువగా, ప్రతిపక్షాలలోని ఏభై మందికిపైగా సభ్యులు దీనికి మద్దతుగా లేచి నిలబడడంలో, తీర్మాన ప్రతిపాదనకు సభాపతి అనుమతించారు.

శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ వాయిదా తీర్మానంపై చర్చను ప్రభుత్వం అభిశంసనగా తీసుకొనే వీలులేదని చెప్పారు.

తీర్మానంపై నేటి మధ్యాహ్నం, 2-30 గంటలకు చర్చ ప్రారంభం అవుతుందని సభాపతి ప్రకటించారు.

సభా నియమాలకు విరుద్ధం కాబట్టి తీర్మానంపై చర్చ జరపాలని కొందరు ప్రతిపక్ష సభ్యులు చేసిన వాదనను సభాపతి తోసిపుచ్చారు. తీర్మాన ప్రతిపాదనకు నేడు అనుమతించినందున, నేడే చర్చ జరగాలని ఆయన చెప్పారు.

ఆహార పరిస్థితి అదుపు కాగల అవకాశం : ఫక్రుద్దీన్ వివరణ

న్యూఢిల్లీ, జులై 23 : వర్షం జులుపవనాలు అనుకూలంగా ఉంటే, ప్రభుత్వం ఈవరకే గైకొన్న చర్యలతో ఆహార పరిస్థితి బాగా అదుపులోకి వస్తుందని ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ వి. కె. సక్సేనా, మరి 18 మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ, ధరలను, లభ్యతను నిల్వలను అరికట్టడానికిగాను ఆహారధాన్యాలపై బుఱాలపై అదుపును ప్రభుత్వము కట్టుదిట్టం చేసిందని, జాగ్రత్తగా అప్పటిచ్చే సదుపాయాన్ని అనుసరించవలసిందని బ్యాంకులను కోరడం జరిగిందని, ఆయన తెలిపారు. వర్తమాన తరుణంలో ఇరిపీఉత్పత్తుల కార్యక్రమం నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారముతో చర్యలు గైకొనబడ్డాయి. ఇది గాక ఆహారధాన్యాల దిగుమతి కూడా జరుగుతున్నది.

1971-72లో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్షల టన్నుల మేరకు తగ్గిపోవటం వల్ల, 2972-73లో వర్షం పరిగా పడకపోవడం, తగినంతగా పడకపోవడం కారణంగాను, దేశంలోని పలు పాంతాలలో దుర్భిక్షం ప్రవర్తిల్లినందున పంట విశేషంగా దెబ్బతిన్నందువల్ల గడచిన సంవత్సరం ఆహార పరిస్థితి చెప్పుకోదగ్గ ఒత్తిడికి లోనైందని మంత్రి తెలిపారు.

ఆహారధాన్యాల ధరలు దేశమంతటా పెరిగాయి. 1972 డిశంబరు నుంచి ధాన్యాల ధరలు పెరుగుటాలే ఉన్నాయి. ముతకధాన్యాల ధరలు మరింతగా పెరిగాయి. 1973 జూన్ ఆఖరునాటికి గత పీటి ధరల నూచి గడచిన సంవత్సరపుదానికన్నా 14.7శాతం హెచ్చు. పప్పుధాన్యాల ధరలు కూడా గత సంవత్సరంకన్నా పెరిగాయి.

ధరల పెరుగుదలను అరికట్టడానికి గోధుమల టోకు వాణిజ్యం స్వాధీనం వంటి పెక్కు చర్యలు గైకొనబడ్డాయి. చౌక ధరల దుకాణాల ద్వారా ధాన్యం విడుదల పెంచబడింది. 1971లో పీటి ద్వారా 78 లక్షల టన్నుల ధాన్యాల విడుదల జరగగా 1972లో 105 లక్షల టన్నుల ధాన్యాలు విడుదల జరిగింది. వర్తమాన సంవత్సరం మొదటి ఆరు మాసాలలో 57 లక్షల టన్నుల ధాన్యాలు ఈ దుకాణాల ద్వారా పంపిణీ చేయబడ్డాయి.

విజయవాడ ఎస్. ఆర్. ఆర్. కళాశాల వద్ద పోలీసులు బందోబస్తుతో విద్యార్థులను సురక్షితంగా పరీక్షలకు హాజరువరుస్తున్న దృశ్యం.

విజయవాడలో లాఠీచార్జి : వి.టి.ఎం. సహా 40 మంది అరెస్టు

విజయవాడ, జులై 23 : ఇవాళ ఇక్కడ యూనివర్శిటీ పరీక్షల సందర్భంగా లయోలా కాలేజి, ప్రభుత్వ కాలేజీలవద్ద కొంత గొడవ జరిగింది. డిగ్రీ పరీక్షలు వ్రాసివస్తున్న విద్యార్థులపై బయటచేరికొందరు రాళ్లు రువ్వినందువల్ల పోలీసులు లాఠీలు ప్రయోగించారు.

వి. టి. ఎం. ప్రసాద్ సహా 40 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

విజయవాడలో ఒకటవ టవున్‌లోని భారతీనారాయణ కళాశాలలో 304 మంది పరీక్షార్థులలో ఒక్కరు కూడా పరీక్షా ప్రాంగణం లోపలికి రాలేదు. కాగా మరొక పరీక్షా కేంద్రమైన పెరిస్టైల్లా స్త్రీల కళాశాలలో 266 మంది విద్యార్థులకు 216 మంది పరీక్షలు వ్రాశారు. స్థానిక ప్రభుత్వ కళాశాల దగ్గర, మరొక ప్రయివేటు కళాశాల లయోలా కళాశాల వద్ద ఉద్రిక్త వాతావరణం తాండవించింది. రెండు కళాశాల వద్ద అరెస్టులు జరిగాయి. విజయవాడలో ఒకఅధ్యాపకుడు సహా 51 మందిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

నేటి ఉదయము 8 గంటలకు పరీక్షలు ప్రారంభం కావలసి ఉండగా, నిన్న రాత్రి నుంచే అధికారులు, 200 మంది అధ్యాపకులు గాని పర్యవేక్షకులను ఆయా పరీక్షా కేంద్రాలయిన కళాశాలల్లోకి చేర్చించి పోలీసు రక్షణను కల్పించి తెల్లవారు రూమున కాల కృత్యాదులకు సైతం వారిని కొన్ని చోట్ల కళాశాలల్లోనే ఏర్పాటుచేసి, రంగాన్ని సిద్ధం చేశారు. అయితే గుణదలలోని లయోలా కళాశాలలో మాత్రం విద్యార్థులు బాదానిస్తా రాత్రి మంతా అధ్యాపకుల మధ్యతూలో బహిష్కరణోద్యమానికి గట్టి 'పూనిక'లో ఏర్పాట్లు ప్రారంభించారు. నేటి ఉదయం లయోలా కళాశాల వద్ద, చాలా రగడ జరిగింది. 345 మంది అభ్యర్థులకు 30 మంది మాత్రం లగేజీతో పాటు పరీక్షలు రాయగలిగారు. ప్రభుత్వ కళాశాల వద్ద కూడా ఉద్రిక్తత ఉన్నది. సయివేటు అభ్యర్థులు సహా 746 మంది పరీక్షలు తీసుకోవలసి ఉన్న కేంద్రం నుంచి 245 మంది మాత్రం పరీక్షలు రాయటానికి వెళ్లగలిగారు. విజయవాడ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులు హాజరయిన తీరు యిట్లా ఉన్నది లయోలా 30 మంది కె. బి. ఎస్. ఒక్కరూ లేరు పేరీస్టైల్లా 216 ప్రభుత్వ కళాశాల 248 మంది కాగా లయోలా వద్ద విద్యార్థి నాయకుడు వి. టి. ఎం., అధ్యాపకులు సి. ఎం. దాస్‌ల సహా 37 మందిని, ప్రభుత్వ కళాశాల ఎదుట, పరీక్షా కేంద్రంలోకి రాళ్లు రువ్వుతున్నారన్న ఆరోపణపై నలుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఇది ఇలా ఉండగా, నేటి తెల్లవారు జామున

(మిగతా 2 వ పేజీలో)

పి.ఎల్. నిధుల భవితవ్యంపై చర్చలు

న్యూఢిల్లీ, జులై 23 : భారత దేశంలో గల మొత్తం 2800 కోట్ల రూపాయల పి.ఎల్. నిధుల భవితవ్యం నిర్ణయించబోవాలై నేడు అమెరికా రాయబారి శ్రీ మొయినిహాన్, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌ల మధ్య లాంఛనంగా చర్చలు ప్రారంభమైనాయి. శ్రీ మొయినిహాన్ నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌ను కలుసుకుని చర్చలు ప్రారంభించారు.

గుడివాడ ప్రిన్సిపాల్స్ : మహిళల ఘెరావో

గుడివాడ, జులై 23 : స్థానిక ఎ. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్‌ను — ఆయనస్థానములో కాలేజి లెక్చరర్ల సతీమణుల ఘెరావ్ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ షిప్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించిన తరువాత, పరీక్షలకు సంబంధించిన రికార్డులు స్వాధీనపరచడానికిగాను ఆయన కాలేజికి వెళ్లడానికి అవకాశమిచ్చారు.

అలాగే కె. టి. ఆర్. మహిళా కాలేజి ప్రిన్సిపాల్‌ను కూడా లెక్చరర్ల ఘెరావో చేశారు. ఆమెకూడా చీఫ్ సూపరింటెండెంట్ షిప్‌ను వదులుకున్నారు.

ఇక్కడ ఉన్న రెండు కాలేజీలలోను ఇద్దరు ప్రయివేట్ అభ్యర్థులు మినహా నిగిలిన— ఫైనల్ ఇయ్యర్ విద్యార్థులు పరీక్షలను బహిష్కరించి బాయికాట్ చేశారు. ఎ. ఎస్. ఆర్. కాలేజీలోని 290 రెగ్యులర్ ప్రయివేట్ అభ్యర్థులు, కె. టి. ఆర్. కాలేజీలో 55 మంది అభ్యర్థులు ఉన్నారు.

న్యూ.వి.

భారత ప్రధాన న్యాయమూర్తి రేకు ఢిల్లీ హైకోర్టు నోటీసు

న్యూఢిల్లీ, జులై 23 : భారత ప్రధాన న్యాయమూర్తిగా తమ నియామకాన్ని సవాల్ చేస్తూ వచ్చిన రిట్ దరఖాస్తులను సంబంధిత అనుమతించరాదో సంబాయిషీ చెప్పవలసినదిగా శ్రీ ఎస్. రేకు నేడు ఢిల్లీ హైకోర్టు నోటీసు జారీ చేసింది.

వాలుగు రిట్ దరఖాస్తులను హైకోర్టు డివిజన్ బెంచి విచారణకు తగినవిగా దరఖాస్తులలో ప్రతివాదులుగా పేర్కొన్న భారత యూనియన్‌కు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, న్యాయశాఖామంత్రి శ్రీ దాదా. ఆర్. గోఖలేకు కూడా నోటీసులను జారీ చేసింది.

పూజ్యనీయులైన
శ్రీ వల్లూరు
శ్రీమన్నారాయణ గారు
మనమ్మలను దుఃఖసాగరమున ముంచి తేది 20-7-1973 న ఉదయం స్వర్గస్థులైరి.
తేది 30-7-1973న కృష్ణాలంక వారి వెలులో మా స్వగృహమందు పెద్దకర్మ చేయుటకు నిర్ణయించబడినది.
ఇట్లు
కుమారులు: వల్లూరు వెంకటేశ్వరరావు B. Sc., M. B. B. S.,
రాజారావు B. Com., పూర్ణచంద్రరావు, B.Sc.,
భార్య: వల్లూరు పుష్పావతి,
కుమార్తె: వల్లూరు సుజాత B. Sc. Class

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జులై 23 : మార్క్సిస్టు కమ్యూనిస్టు, సోషలిస్టు, జనసంఘం—సంస్థా కాంగ్రెసు రివల్యూషనరీ సోషలిస్టుపార్టీలు పార్లమెంటులో ప్రభుత్వముపై ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానాలను ఉపసంహరించుకున్నాయి.

పార్లమెంటులో ప్రతిపక్షాలు నిన్న జరిపిన సమావేశంలో యీ నిర్ణయము గైకొన్నారు. తత్ఫలితంగా తమ తమ తీర్మానాలను ఉపసంహరించుకున్నట్లు శ్రీ సమర్ ముఖర్జీ (మార్క్సిస్టు) శ్రీ మధుదండవతే (సోషలిస్టు) శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (సం. కాం.)లు నేడు తెలియజేశారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే యీ తీర్మానాల ప్రతిపాదన జరుగుతుందని శ్రీ ముఖర్జీ అన్నారు.

వివిధ సమస్యలపై చర్చ సమగ్రంగా జరగడానికి వీలుగా ప్రస్తుత సమావేశాల చివరి దశలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన జరుగుతుందని శ్రీ దండవతే అన్నారు.



కన్నంవేసి బయట పడ్డామో, డబ్బుకు లోటేవుండదు
ఒక వేళ జైల్లో పడ్డామా డబ్బుతో పనే వుండదు
జులై 27 విడుదల
ఉదయం ఆటతో
అమృతాఫిలింస్
సమర్పించు
నేరము శిక్ష
శ్రీఫిలిమ్స్
దర్శకత్వం: కె. విశ్వనాథ్ B. Sc.

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. ఆషాఢ బ. నవమి: 1973 వ సం. జులై 24 మంగళవారం మంగ: బహుళ నవమి: సా. 6.46, భరణి: రా. 7.55, వర్జ్యం: ఉ. 6.13 మొదలు 7.44 వరకు.

1973 వ సం. జులై 25 బుధవారం బుధ: ఎ. దశమి: సా 4.23, కృత్తిక: సా 6 17, వర్జ్యం: ఉ. 7.06 మొదలు 8 36 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరలేయని యొనరించిన
నొవర యప్రియమున తన మనంబునకును రా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

ప్రమాదినామ సం. ఆషాఢ బహుళ నవమి:
మంగళవారం

ఇరాన్, రష్యాలలో భారత ప్రతినిధులు

—:o:—

సోవియట్ యూనియన్ నుంచి తిరిగి వచ్చిన రక్షణమంత్రి శ్రీ జగజీవనరామ్ రష్యా, భారత దేశాలు పాక్, ఇరాన్‌ల ఆయుధ సేకరణని గురించి ఒకే విధమయిన అభిప్రాయాలు కలిగి వున్నాయని ప్రకటించారు. ఇరాన్, భారతదేశాల మధ్య ఫలదాయక సహకారానికి తాము ఆ దేశానికి వెళ్లటం నాంది అని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ సింగ్ న్యూఢిల్లీకి తిరిగి రాగానే అన్నారు. పాకిస్తాన్‌కి ఆయుధాల బదలాయింపు గురించి ఇరాన్ ఏదయినా హామీ యిచ్చిందా అన్న ప్రశ్నకి శ్రీ సింగ్ ఇది బహిరంగమయిన చర్చకి తగిన విషయం కాదన్నారు. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో కలగించుకొనక పోటం భారతదేశం, ఇరాన్ విధానాలలో ఒకటి అని కూడా శ్రీ సింగ్ అన్నారు

ఇరాన్ కొంత కాలం నుంచి తన సాయుధబలాన్ని విపరీతంగా పెంచుకుంటున్న సంగతి అందరికీ తెలిసినదే అపరిమితమయిన పెట్రోలు సంపద ఉండటంచేత ఇరాన్‌కి ఇది అంత కష్టం కాకపోవచ్చు. ఈ పెట్రోలు సంపదని దృష్టిలో ఉంచుకునే అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఇరాన్‌కి మద్దత్తు యిస్తూవుండవచ్చు ఏదిఏమయినా, ఇటీవలే ఆ దేశ పాలకుడు మహమ్మద్ రెజా పహ్లవీ పాకిస్తాన్ ముక్కలయిపోవటాన్ని తాము చూస్తూ ఊరుకొనలేమని స్పష్టంగా తెలియజేశారు. క్రమంగా ఇరాన్ అరబ్బు దేశాలకి కూడా దూరం అవుతోంది. ఈ దేశాలతో స్నేహాన్ని పెంచుకుంటూ, పాకిస్తాన్‌తో ఒప్పందానికి రాలేని భారత దేశం తటస్థ విధానాన్ని అవలంబించటానికి నిశ్చయించుకొనవచ్చు; అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సందర్భంలో కొంతకాలం వరకే అయినా కొన్ని ఫలితాలని ఇచ్చిన ఈ విధానం అరబ్బుల, ఇరాన్‌ల యురువురి మెప్పునీ ఎంతదాకా పొందగలుగుతుందో చూడాలి.

అనేక కారణాలవలన రష్యా. అమెరికా సంయుక్త రాష్ట్రాలతో వైరుధ్యాన్ని తగ్గించుకుంటోంది; ఆహార ధాన్యాల విషయంలో, సాంకేతిక రంగాలలో సహాయాన్ని పొందుతోంది. ఇటువంటి పరిస్థితులలో రష్యా ఇరాన్ ఆయుధ సేకరణని అంతగా పట్టించుకోవక పోవచ్చు పాకిస్తాన్‌కి కొంత కాలం ముందు రష్యా స్వయంగా ఆయుధాలని సరఫరా చేసింది. శ్రీ స్వరణసింగ్ బహిరంగ చర్చకి తగదన్న హామీని గురించి ఇరాన్ ప్రతినిధులు ఏమన్నారో, శ్రీ జగజీవనరామ్ రష్యాలో తెలుసుకున్న ఒకే విధమయిన అభిప్రాయాలు ఏమిటో భారతదేశం ప్రజలకి త్వరలో తెలిస్తే బాగుంటుంది.

ఢిల్లీ విమాన ప్రమాదానికి నాయర్‌దే బాధ్యత: కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జులై 23 : గత మే 31వ 48 మంది ప్రముఖుల మృతికి దారితీసిన ఇండియన్ ఏర్‌లైన్స్ బోయింగ్ 737 విమాన ప్రమాదానికి ఆ విమానం కమాండర్ కెప్టెన్ జి. పి. టి. నాయర్ బాధ్యులని, యీ ప్రమాదం గురించి విచారణ జరిపిన రాజేందర్ సచార్ దర్యాప్తు న్యాయస్థానం పేర్కొన్నది.

విమానాకియం "కనపడటం" అనేది నిర్దేశించబడిన కనీసపు స్థాయికి బాగా తక్కువగా ఉండగా, విమానాన్నిదింపటానికి కెప్టెను నాయర్, ఉపకరణాల ప్రాతిపదికను ఆపలంబనగా తీసుకున్నదని న్యాయమూర్తి విమర్శించారు.

నిర్దేశించిన నిబంధనలని ఉల్లంఘించి, కెప్టెను నాయర్ విమానాన్ని దింపటానికి ప్రయత్నించారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ఆమోదించబడిన ఫ్లైట్ పద్ధతిని కూడా ఆయన ఉల్లంఘించారని న్యాయమూర్తి శ్రీ రాజిందరు సచార్ పేర్కొన్నారు.

మొత్తం నాల్గు కారణాలపై — మూడు ప్రమాదానికి నరావరి దారితీసిన కారణాలు, ఒకటి పరోక్షమైన కారణం— కెప్టెను నాయరు వేరానికి బాధ్యులని న్యాయమూర్తి పేర్కొన్నారు.

న్యాయమూర్తి తమ నివేదికను మొన్నరాత్రి ప్రభుత్వానికి సమర్పించారు.

సహపైలట్ పరోక్ష బాధ్యత

సహపైలట్ కెప్టెన్ బి. ఎన్. రెడ్డి, విమాన ప్రమాదానికి పరోక్షంగా కారకులయినారని న్యాయమూర్తి పేర్కొన్నారు. వరైన నిర్ణయాలు గైకొనుటకు కమాండర్‌కి సలహా ఇవ్వటలో సహపైలట్ విఫలురయ్యారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

విధ్వంసక చర్య వాదం ఖండన

ప్రమాదానికి విధ్వంసక చర్య కారణం కావచ్చునే వాదాన్ని న్యాయమూర్తి శ్రీ సచార్ త్రోసిపుచ్చారు. లోగడ అంతకు మునుపు పాలంవద్ద జరిగిన మూడు విమాన ప్రమాదాలకీ దీనితో ఏమీ సంబంధం లేదనీ అట్లా సంబంధం ఉందనేందుకు ఆధారం ఏమీ లేదనీ పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెసు వారిపై దాడి జరిపిన వారిపై చర్య

— నరేష్ హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23 : ఖమ్మం జిల్లాలో కాంగ్రెసు వాదులపై ఘాతుకమైన దాడులను ప్రారంభించినవారిపై చర్య తీసుకోగలమని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎం. పి., నాయకత్వాన తమని కలుసుకున్న ఖమ్మంజిల్లా కాంగ్రెసువాదుల ప్రతినిధివర్గానికి గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. పి. సదీన్ నిన్న హామీ ఇచ్చారు.

ఈ ప్రతినిధివర్గంలో ఇతరులు శ్రీ ఎన్. ఉపేంద్రనాథ్ (ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యదర్శి), శ్రీమతి డి. వెంకటరామమ్మ ఎం. ఎల్. ఏ, శ్రీ దుగ్గినేని వెంకయ్య (మాజీ ఎం. ఎల్. ఏ.), శ్రీ రావూరి వీరయ్య మానుకొండ సంచాయతీ సమితి అధ్యక్షులు.

ఖమ్మం జిల్లాలో గత 20 రోజులలో ముగ్గురు కాంగ్రెసువాదులు హత్య చేయబడ్డారనీ, గత రెండు సంవత్సరాలలోను 17 మందికి పైగా కాంగ్రెసువాదులు హత్య చేయబడ్డారనీ మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ జిల్లాలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహించినదాడుల ఫలితంగా యీ ఘాతుకాలు జరిగాయనీ ఒక విజ్ఞప్తి పత్రంలో ప్రతినిధివర్గంవారు మనవి చేశారు.

ఖమ్మం, మధిర తాలూకాలలోని రైతులు తీవ్రమైన భయాందోళనకి గురి అయినారనీ, మార్క్సిస్ట్ కార్యకర్తలు తరుచుగా జరిపే దాడులవలన యీ పద్ధతి ఏర్పడినదనీ అందులో తెలియచేశారు. ఆరెకోడు, గార్ల, సిరిపురం మున్నగు గ్రామాల్లో యీ మాటకున్న దాడులు జరిగాయి, అని వినతిపత్రంలో తెలియచేశారు.

ఫ్యాక్టరీలలో భద్రత: శ్రీ భగవాన్‌దాస్ సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23 : పారిశ్రామిక విభాగాలలో ప్రమాదాల సంఖ్య తగ్గేట్టు పనులయిలేపూర్తిగా ప్రమాదాలు లేకుండా చేయటానికి మేనేజిమెంటువారు పారిశ్రామిక విభాగంలో భద్రతా ఏర్పాట్లును, రక్షణలను రూపొందించటం ఆవశ్యకమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్‌నాక్కి చెప్పారు.

ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఏర్పాటు చేసిన ఒక సభలో, భద్రతకు తీసుకున్న జాగ్రత్తలకు సంబంధించిన అవార్డులను, బహుమతులను ఆయన వంచిపెట్టారు. ఇంజినీర్ల సంస్థ భవనంలో జరిగిన యీ సభకు రాష్ట్ర వ్యవహారాల కార్యదర్శి, శ్రీ ఎల్. విటలరావు అధ్యక్షత వహించారు.

పరిశ్రమలు పెరుగుతున్న కొద్దీ రక్షణ చర్యలఆవశ్యకత మేనేజిమెంటువారు, కార్మికులు కూడా బాగా గుర్తిస్తున్నారనీ, ప్రమాదాలు బాగా తక్కువగా జరిగినపరిశ్రమ విభాగాలకు అవార్డులను ఇవ్వటంవలన, రక్షణ ఏర్పాట్లు తీసుకొనటం గురించి మేనేజిమెంటువారికీ, కార్మికులకు కూడా మంచి శ్రద్ధ ఏర్పడగలదనీ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. మేనేజిమెంటుకు ఉద్యోగులకు మధ్య మెరుగైన సంబంధాలు అభివృద్ధికి కూడా అది దోహదం చేయగలదని శ్రీ భగవాన్‌దాస్ అన్నారు. అయితే, రక్షణ ఏర్పాట్ల మెరుగుదలకీ సంబంధించి, ఉద్యోగులనుంచి ఎట్టి సూచనలూ రాకపోవటం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

మేనేజిమెంట్స్‌వారు ఎక్కువ వివేకం వ్యక్తం చేస్తున్నారనీ, భద్రతకు మంచి ఏర్పాట్లు కావించుతున్నారనీ, అధ్యక్ష ప్రసంగంలో శ్రీ విటలరావు హర్షం వ్యక్తం చేశారు.

అవార్డుల బహూకరణవలన పారిశ్రామిక కార్యాకలాపాల్లో మరింత సాన్నిహిత్యానికి అవకాశం ఏర్పడగలదని అతిథులకి స్వాగత చెబుతూ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు.

భద్రత ఏర్పాట్లు నిర్వహణకి సంబంధించిన శిక్షణ ఇవ్వటం మొదలైన అభ్యుదయకరమైన కార్యకలాపాలను తమ శాఖ నిర్వహిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

27వ వర్ణ

భర్తృలాభమపీయా చద్యం
రాక్షస్యః కిం వివక్షయా
రావుపాద్ధి భయం ఘోరం
రాక్షసానాముపస్థితమ్ 41

రాముని వల్ల రాక్షసజాతికంతకూ భయం కలదైనా ఆపద వచ్చేట్టున్నాది. ఆ భయం రాకుండా యీ దేవిని అభయం వేడుకొందాము. ఎందుకిన్ని మాటలు! నామాట వినండి.

ప్రణిపాత ప్రసన్నా పా
మ్మైథిలీ జనకాత్మజా
అలమేషా పరిత్రాతుం
రాక్షస్యోపహతాలో భయాన్ 42

ఈ నివిషం దాకా ఇన్నాళ్లూ యీమెను అనరాని మాటలాడి ఆడరిస్తూ బెదిరిస్తూ ఉన్నాము. మనలనీమె క్షమిస్తుందా? అని అనుమానించకండి. సీత జనకుని పాలనలో సర్వధర్మాలూ చక్కగా తెలుసుకుంటూ లాలనగా పెరిగిన బుద్ధిమంతురాలు. చేసిన తప్పులు ఒప్పుకుని ప్రాయశ్చిత్తానికి సిద్ధమైతే కనికరిస్తుంది. తన దయవల్ల రాముణ్ణి కూడా ప్రసన్నుణ్ణి చేసి రాక్షస కాంతలకే ఉపద్రవం రాకుండా కాపాడుతుంది.

(సీత కనికరిస్తే ఆమెపై గల ఆదరాభిమానాలతో రాముడు రాక్షస కాంతలకు ఏలాటి కీడూ తనపెట్టడు. రాక్షస కాంతలకు కీడు రాదంటే రాక్షసులకు రాముని వల్ల ఏ కీడూ కలగదని ధ్వని.)

అపిచాస్యా విశాలాక్ష్యా
నకించి దుపలక్ష్యతే
విరూప మపి చాంగేషు
సుసూక్ష్మమపి రక్షణమ్ 43

ఈదేవి శరీరంలో ఏలాంటి వికారంగానీ, ఆపదను సూచించే దుర్లక్షణాలు గానీ నాకు కనిపించలేదు.

చాయా వైగుణ్యమాత్రంతు
శంకే దుఃఖము పస్థితం
అదుఃఖార్హామి మాందేవీం
వైహాయసముపస్థితామ్ 44

ఈదేవి దివ్య విమానములో కూర్చున్నట్టు కలలో నాకు కనిపించింది. దానికి ఫలితం స్పష్టమే. ఇకయీమెకి ఏలాటి దుఃఖమూ ఉండదు. స్నానం, మైపూతలూ యీలాటి సంస్కారం లేనందువల్ల శరీరంలో కాస్త మెరుగుతగ్గినా ముఖంలో సహజమైన సౌభాగ్య శోభకేమీ మాత్రముగా అయినా మాయలేదు. రావూపట్టిన చంద్రబింబానికి ఏదో నీడ అడ్డువచ్చినా సహజమైన కాంతి పోతుందా? అలాగే యీ రేనికి కాలవైపరీత్యాం వల్ల యీ దుఃఖం వచ్చింది. యిక మహారాజ్ఞియై సుఖపడవలసే సమయం సమీపించింది.

అర్థ సిద్ధింతువైదేహ్యాః
పశ్యామ్యహముపస్థితాం
రాక్షసేంద్ర వినాశం చ
విజయం రాఘవస్యచ 45

నాకు వచ్చిన కల ననుసరించి యీ సీతదేవి కోరిక నెరవేరే సమయం ఎంతో దూరంలో లేదని నా నిర్ణయం. అలాగే రాక్షస రాజు వినాశం, రఘురాముని విజయమున్నూ నా స్వప్నం వల్ల వూహిస్తున్నాను.

నిమిత్త భూతమే తత్తు
శ్రోతు మస్యా మహాత్మ్యం
దృశ్యతే చ్ఛుభరచ్ఛ క్షుః
పద్మపత్ర మివాయతమ్ 46

ఈ దేవికి ఇష్టసిద్ధి అవుతుందని గట్టిగా చెప్తున్నాను. చూడండి. పద్మపత్రం లాగా సుదీర్ఘమై సహజరమణీయమైన యీమె ఎడమకన్ను అకస్మాత్తుగా అదిరింది.

[వ శే వ ం]

కుమారమంగళం. గోల్వాల్కర్, చవాన్‌లకు పార్లమెంట్ జోహార్లు

న్యూఢిల్లీ, జులై 23 : మాజీ ఉక్కు శాఖామంత్రి శ్రీ మోహనకుమారమంగళం, న్యాయ, సంపీణి వ్యవహారాల శాఖల సహాయ మంత్రి శ్రీ డి. ఆర్. చవాన్, కార్మిక శాఖ మాజీ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ, రక్షణ శాఖ మాజీ ఉపమంత్రి డాక్టర్ డి.ఎస్. రాజ వ్యతిరేక పార్లమెంటు నేడు సంతాపం ప్రకటించింది.

ఆర్. ఎస్. ఎస్. మాజీ అధినేత శ్రీ గోల్వాల్కర్ ఉభయ సభల్లో దేనికి ఎన్నడూ సభ్యులు కాకపోయినప్పటికీ అయన మృతిపట్ల కూడా పార్లమెంటు సంతాపం ప్రకటించింది. ఇది అరుదైన పర్యాయ.

ఉక్కు శాఖా మంత్రి శ్రీ మోహన కుమారమంగళం, న్యాయ, కంపెనీ వ్యవహారాల శాఖల సహాయ మంత్రి శ్రీ డి. ఆర్. చవాన్, ఆర్. ఎస్. ఎస్. అధినేత శ్రీ గోల్వాల్కర్, సలుగురు రాజ్యసభ మాజీ సభ్యులు వీరి మృతికి రాజ్యసభ నేడు సంతాపం ప్రకటించింది. సభ్యులు లేచి నిలబడి కీర్తిశేషుల స్మృత్యర్థం రెండు నిముషాలు మౌనం పాటించారు.

సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పఠక్ ప్రసంగిస్తూ, గడచిన మేనెలలో ఢిల్లీ వద్ద జరిగిన విమాన ప్రమాదంలో శ్రీ మోహన కుమారమంగళం అకాల మరణం చెందడం సభ్యులందరికీ దిగ్భ్రాంతి కల్గించిందని పేర్కొన్నారు. ఆయన ప్రారంభించిన పెక్కు పథకాలను అమలుపరచడానికి ఆయన అత్యవసరమైన తరుణంలో ఆయన మరణించడం దేశానికి నిజంగా విషాదకరమయిన విషయమని శ్రీ పఠక్ చెప్పారు.

శ్రీ డి. ఆర్. చవాన్ ప్రతిభావంతుడైన దేశభక్తుడు, సమర్థుడు అయిన ఎరిపాలకుడు, గొప్ప పండితుడు అని శ్రీ పఠక్ పేర్కొన్నారు. ఆయన జాతికి సేవకు అంకితమైన వ్యక్తి అని శ్రీ పఠక్ అన్నారు.

విమాన ప్రమాదంలో శ్రీ కుమారమంగళంతో బాటు మరణించిన శ్రీమతి దేవకీగోపీదాస్ (రాజ్యసభ మాజీ సభ్యురాలు) పెక్కు రాజకీయ ఉద్యమాలతో సంబంధం ఉన్న వ్యక్తి అని శ్రీ పఠక్ చెప్పారు.

మాజీ ఉపమంత్రి శ్రీ అబిద్‌అలీకి జోహార్లర్పిస్తూ, డి. ఎస్. టి యు ఏ వ్యవస్థాపక సభ్యులలో అయిన ఒకరని శ్రీ పఠక్ అన్నారు.

శ్రీ గోల్వాల్కర్ గురించి ప్రస్తావిస్తూ, దేశ సేవ కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారని శ్రీ పఠక్ చెప్పారు ఆయన మతంలో ప్రగాఢమైన విశ్వాసంగల వ్యక్తి అనీ, హైందవ సంస్కృతి, హైందవాల ఉద్ధరణ కోసం ఆయన నిస్వార్థంగా కృషి చేశారని శ్రీ పఠక్ పేర్కొన్నారు ఆయన ఆకస్మాత్తుగా చనిపోవడంలో వూహించని యుడయిన ఒక వ్యక్తిని మనం కోల్పోయామని శ్రీ పఠక్ అన్నారు.

విమాన ప్రమాదంలో శ్రీ కుమారమంగళంతో బాటు మరణించిన శ్రీమతి దేవకీగోపీదాస్ (రాజ్యసభ మాజీ సభ్యురాలు) పెక్కు రాజకీయ ఉద్యమాలతో సంబంధం ఉన్న వ్యక్తి అని శ్రీ పఠక్ చెప్పారు.

మాజీ ఉపమంత్రి శ్రీ అబిద్‌అలీకి జోహార్లర్పిస్తూ, డి. ఎస్. టి యు ఏ వ్యవస్థాపక సభ్యులలో అయిన ఒకరని శ్రీ పఠక్ అన్నారు.

శ్రీ గోల్వాల్కర్ గురించి ప్రస్తావిస్తూ, దేశ సేవ కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారని శ్రీ పఠక్ చెప్పారు ఆయన మతంలో ప్రగాఢమైన విశ్వాసంగల వ్యక్తి అనీ, హైందవ సంస్కృతి, హైందవాల ఉద్ధరణ కోసం ఆయన నిస్వార్థంగా కృషి చేశారని శ్రీ పఠక్ పేర్కొన్నారు ఆయన ఆకస్మాత్తుగా చనిపోవడంలో వూహించని యుడయిన ఒక వ్యక్తిని మనం కోల్పోయామని శ్రీ పఠక్ అన్నారు.

మా ఊరి సమస్య

ఉత్పత్తిస్థానంలో కొరత

(10 రూ లు బహుమతి పొందిన లేఖ)

దాదాపు దేశంలోని రాష్ట్రాలకు పగానికి పైగా బొగ్గు ఎగుమతి చేసున్న ఇలెందు బొగ్గుగనులకు రెండు పూటలా రాలసిన స్పాసింజరు, బొగ్గు కొరతవలన ఒక పూట వస్తుంది.

కె. సుందరా జలంధర్, ఎచేల్ చౌక్, (పో) ఇల్లెందు కాలరీస్, ఖమ్మం (జి).

అమలుజరగని విబంధనలు

మా గ్రామంలోని మంచినీటి చెరువులో బట్టలు వుతకరాదు, స్నానాలు చేయరాదు, పశువులు మడగరాదు అని బోర్డులు పెట్టినా అవేవీ అమలు జరగటంలేదు. మా ఊరికి చెరువులుతప్ప కాలువలు లేవు.

వెజ్జు ఆంజనేయులు (సీనియర్ ఇంటర్) కేరాప్ వెజ్జు వెంకటనరసయ్య, చానిట్ల, తాడేపల్లిగూడెం (తా) ప. గో. జి.

ఇరుకు రోడ్డు

మా ఊరి రోడ్డు చాలా చిన్నది బస్సు వస్తుంటే ఎదురుగా సైకిలు మీదగానీ, నడిచిగానీ వెళ్లడానికి చోటుండదు.

బి. ఈశ్వరరావు, ఎస్. ఎస్. సి., కేరాప్ బి. బాలకృష్ణ, సూపర్ వైజర్, లాడ్ మార్కెట్ బ్యాంకు. భీమునిపట్నం, విశాఖ (జి)

లోకసభ శ్రద్ధాంజలి

శ్రీయుతులు మోహన కుమారమంగళం, కె. బాలదండాయుధం, డి. ఆర్. చవాన్, డాక్టర్ డి. ఎస్. రాజ, (రక్షణ శాఖ మాజీ ఉప మంత్రులలో ఒకరు), అబిద్‌అలి(కార్మిక శాఖ మాజీ ఉప మంత్రులలో ఒకరు) మృతికి లోకసభ నేడు సంతాపం ప్రకటించింది.

ఆర్. ఎస్. ఎస్. మాజీ అధినేత శ్రీ గోల్వాల్కర్ ఎన్నడూ లోకసభ సభ్యుడు కాకపోయినప్పటికీ, మర్యాద కోసం ఆయన మృతిపట్ల కూడా లోకసభ సంతాపం ప్రకటించింది.

సభాపతి శ్రీ ధిల్లాన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ప్రతిపక్ష నాయకులు కీర్తిశేషులకు జోహార్లర్పించిన తరువాత సభ్యులు వారిపట్ల గౌరవసూచకంగా లేచి నిలబడి ఒక నిముషం మౌనం పాటించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సమర్ ముఖర్జీ, మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, ముస్లిం లీగ్ పక్షం నాయకుడు శ్రీ సులేమాన్ సేట్ తమ ప్రసంగాలలో శ్రీ గోల్వాల్కర్ మృతిని గురించి ప్రస్తావించలేదు.

దినఫలం

24 7 1973 మంగళవారం

శక సం. 1895 శ్రావణమాసం 2

మేషం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాంఘికకార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం : వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదం ఉంది. ప్రయాణాల్లో ప్రయాస కలుగుతుంది.

మిథునం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది.

కర్కాటకం : అధికారులవలన ఒరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి ఉద్యోగార్థులు శుభవార్తలు వింటారు.

సింహం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. ఆరోగ్యం బాగుంటుంది

కన్య: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అనవసరమైన వ్యయం చేస్తారు

తుల : ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాల్లో లభిస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది

వృశ్చికం : కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును పుణ్యకార్యాలు చేస్తారు.ఆడంబరంకొంవ్యయం జరుగుతుంది.

ధనుస్సు : వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి పొద్దు సంతోషాలు లభిస్తాయి.

మకరం : మీ కార్యక్రమాల్లో అడ్డుపడి అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

కుంభం : వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.ఆరోగ్యం బాగుంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మీనం :రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ప్రయోజనంగల సంఘటనలు జరుగుతాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో [illegible]

ప హ ష్.

భూమిలేని పేదల ఉపాధికి గ్రామాలలో ప్రజా కమిటీలు: శ్రీ ధర్ సూచన

న్యూఢిల్లీ, జులై 23 : భూములులేని కార్మికులు నివర ఉపాధి జనకమైన పథకాలను అమలుచేసేందుకు, గ్రామీణ ప్రాంతాల్లో "ప్రజాకమిటీ"లని ఏర్పాటు చేయటం జరగాలని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్ నిన్న ఇక్కడ సూచించారు. అఖిలభారత కాంగ్రెసు కమిటీలోని భూములులేని కార్మికులకు సంబంధించిన బృందం సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ వ్యవస్థలో వ్యవసాయ కూలీలకు స్థానంలేదనీ వారిని గురించి సుసంపుటితమైన ఒక వ్యవస్థ శ్రద్ధవహించటం అవసరమనీ పేర్కొన్నారు.

గ్రామాలలోని నిరుద్యోగులకు లఘు పరిశ్రమలవంటి కొన్ని ఉపాధి జనకమైన పథకాలని ప్రణాళికా మంత్రి సూచిస్తూ, భూములులేని కర్షకులకు కొంత భూమిని ఏర్పాటుచేయని పక్షంలో ఇంకా వెనుకగా గ్రామాలలోని ప్రజలు వ్యవసాయేతరమైన పనులను నేర్చుకోవలసిన ఆవశ్యం ఏర్పడుతుంది అని అన్నారు. 22 మంది సభ్యులు వున్న యీ బృందం సమావేశానికి బృందం కన్వీనరు శ్రీ జల్. కె. నీన్హా ఎం. పి., అధ్యక్షత వహించారు.

బృందం సభ్యులనుద్దేశించి దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మాట్లాడుతూ, దేశంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో భూములులేని కార్మికులకు సమర్థనకు ఒకవ్యవస్థ ఏర్పాటు కావటం ఆవశ్యకం అనిపొక్కి చెప్పారు. ఈ వ్యవస్థ కాంగ్రెసు పార్టీలో అంతర్భాగంగా వుండి వ్యవహరించాలని శ్రీదీక్షిత్ సూచించారు.

ఈ వ్యవస్థలో కొద్దిపాటి రైతులు కూడా వుండాలనీ, కుల సంకుచిత భావరహితంగా ఒక ఉద్యమంగా యీ వ్యవస్థ పని చేయాలనీ ఆయన సూచించారు.

ఈ వ్యవస్థ నిబంధనావళిని, లక్ష్యాలు, ఆశయాలనీ రూపొందించటానికి శ్రీ బి. పి. మధుర్య ఎం. పి., అధ్యక్షతను, 7 గురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది.

మూడు వారాల లోపున ఆయా రాష్ట్రాలలో కూడా యిట్టి బృందాలను ఏర్పాటు చేయవలసిందిగా పి. సి. సి.లు అన్నిటికీ ఎ. ఐ. సి. సి. బృందం ఆదేశించింది.

—:o:—

ఉస్మానియా జర్నలిజం కోర్సుకు ప్రవేశ పరీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 21 : ఉస్మానియా విశ్వ విద్యాలయంలో బాచిలర్ ఆఫ్ జర్నలిజం కోర్సుకు ఈ 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష జరుగుతుందని విశ్వవిద్యాలయం జారీ చేసిన పత్రికా ప్రకటన తెల్పింది.

పై కోర్సులో ప్రవేశం కోరేవారు తప్పని సరిగా ఈ పరీక్షలకు హాజరు కావాలని ఆ ప్రకటన వివరించింది.

నక్రేకల్ సమితి స్థాయీసంఘ సమావేశ తీర్మానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23 : నకరికల్లు పంచాయితీ సమితి స్థాయీ సంఘాలు— 1 నుంచి 4, 6 మరియు 7వ స్థాయీ సంఘాలు— సమితి అధ్యక్షుడు శ్రీ బి. రామకృష్ణారావు అధ్యక్షతను ఇటీవల సమావేశమైనవి.

మేలు రకం గుడ్లను సప్లయి చేయటానికి మొదటి స్థాయీ సంఘం 500 రూపాయలు మంజూరు చేసింది. 30 యార్క్‌షైర్ పందులను రు. 1500 విలువచేసే వాటిని సప్లయి చేయటకుకూడా ఈ స్థాయీ సంఘం తీర్మానించింది. పెరళ్లలో 20 కోళ్ల పెంపకం కేంద్రాలను కూడా ఏర్పాటుచేయటకు తీర్మానించింది.

స్కూళ్లకు స్టేషనరీ సప్లయనని కొనుటకు మూడవ స్థాయీ సంఘం 10 వేల మంజూరు చేసింది. కలరా వ్యాధికి, రు. 1000 ఖరీదయిన మందులను కొనుటకు కూడా తీర్మానించింది. సమితి ప్రాంతంలో, మూడు మధ్యాహ్న భోజన కేంద్రాలను ప్రారంభం చేసేందుకు మంజూరు చేసింది. నెకరికల్లు (నక్రేకల్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 6 ఇనుప మంచాలను, 6 పడకలను, 6 బెడ్‌షీట్‌లను కొనుటకుగాను రు. 1500 లను కూడా మంజూరు చేసింది.

రైతులకు సప్లయి చేసే నిమిత్తం రు. 5 వేల విలువయిన ఎండ్రిన్ మొదలయినవి కొనుటకు 7వ స్థాయీ సంఘం తీర్మానించింది. లాభంగానీ నష్టంగానీ లేకుండా సప్లయి చేయుటకు తీర్మానించారు.

—:o:—

గజ్వేల్ సమితిలో వ్యవసాయ ఋణాలు

